
# కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసేది మూర్ఖులే

- ప్రజలకు కేసీఆర్ బతుకుదెరువునిచ్చిండు
- కాంగ్రెస్ వచ్చి అందరినీ ఆగం చేసింది
- కాళేశ్వరం గొప్పను కాంగ్రెస్ గుర్తిస్తలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయం
- మహేశ్‌గౌడ్‌వి చిల్లర రాజకీయాలు
- మమ్మల్ని సూటిగా ఎదుర్కొనే దమ్ములేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు



సిద్దిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ)/సిద్దిపేట అర్బన్ : ప్రజలకు కేసీఆర్ బతుకుదెరువు చూపిస్తే కాంగ్రెస్ వచ్చి ఆగం చేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో గంగమ్మ ఆలయ వార్షికోత్సవం, నారాయణరావుపేట మండలం గుర్రాలగొందిలో మహంకాళి ఉత్సవాల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొందరు మూర్ఖులు హైదరాబాద్‌లో ఉండి కాళేశ్వరం గురించి చెడుగా మాట్లాడుతున్నారని, రంగనాయక్‌సాగర్ రిజర్వాయర్ ద్వారా ఇక్కడి పొలాలు పారుతున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి జ్ఞానం ఉన్నదో? లేదో? తెలియదని, కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరం పారలేదని అంటున్నారని మండిపడ్డారు. మరి ఇక్కడి చెరువుల్లోకి నీళ్లు ఎలా వచ్చాయని నిలదీశారు. కాళేశ్వరంపై మూర్ఖంగా దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు అన్ని విషయాలూ తెలుసునని పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటును ప్రజలు గమనిస్తున్నారని, మళ్లీ బీఆర్ఎస్ రావాలని, కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.1000 కోట్లతో గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేశామని, కాలం కాకపోయినా చెరువులను కాళేశ్వరం నీళ్లతో నింపామని గుర్తుచేశారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పిన వాడు ఎవరైనా భూమి మీద ఉన్నారంటే అది రేవంత్‌రెడ్డేనని ఎద్దేవాచేశారు. దేవుళ్లనే మోసం చేసిన రేవంత్‌రెడ్డికి వృద్ధులు, ప్రజలను మోసం చేయడం ఓ లెక్కనా అని దెప్పిపొడిచారు. పంచాయతీ కార్మికులకు కూడా జీతాలివ్వలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. ఏ ఊర్లో అయినా వంద శాతం రుణమాఫీ అయితే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరితే సీఎం పత్తా లేకుండా పోయాడని దుయ్యబట్టారు. బూతులు తిట్టడం తప్ప ఒక్క పనికొచ్చే పనైనా ఈ ముఖ్యమంత్రి చేశారా అని నిలదీశారు. సద్ది తిన్న రేవును తలువాలని, ఏడాదిన్నర అవుతున్నా ప్రజలకు కాంగ్రెస్ ఏమైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు.

### మహేశ్‌గౌడ్‌వి దిగజారుడు రాజకీయాలు

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌వి చిల్లర రాజకీయాలు అని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక ఆయన దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని శనివారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువలకు తిలోదకాలిచ్చి రేవంత్ బాటలో టీపీసీసీ నేత నడుస్తున్నారని దుయ్యబట్టారు. బట్టకాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు నిజం కావని దుయ్యబట్టారు. పెళ్లిలోనో.. చావులోనో కలిసిన సందర్భాలే తప్ప ఇతర పార్టీల నాయకులను, తమ పార్టీ నుంచి వెళ్లిపోయిన నాయకులను తాను ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదని స్పష్టంచేశారు. 'విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప మీలా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను' అని ఫైర్ అయ్యారు. ఇలాంటి నిందారోపణలు మానుకొని స్థాయికి తగ్గట్టు వ్యవహరించాలని హితవుపలికారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.

# సెల్‌ఫోన్ వెలుతురులో వైద్యసేవలు

- జహీరాబాద్ సర్కారు దవాఖాన తీరిది
- సిబ్బంది తీరుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

జహీరాబాద్, మే 31 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో రోగులకు తిప్పలు తప్పడం లేదు. ముంబై-హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై ఉన్న జహీరాబాద్ ఏరియా దవాఖానలో శుక్రవారం మధ్యాహ్నం కరెంట్ సరఫరా లేకపోవడంతో టార్చిలైట్లు, సెల్‌ఫోన్ వెలుతురులో రోగులకు వైద్య సేవలు అందించారు. జనరల్ విభాగంలోని ఓ వార్డులో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఓ మహిళా రోగి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యులు సెల్‌ఫోన్, టార్చిలైట్ వెలుతురులో బీపీ పరిశీలించి వైద్య పరీక్షలు చేశారు. ఈ విషయమై దవాఖాన సూపరింటెండెంట్ శ్రీధర్‌ను 'నమస్తే తెలంగాణ' పలుకరించగా.. శుక్రవారం జనరల్ విభాగంలోని ఒక వార్డులో కరెంట్ సరఫరా నిలిచిపోయిందని, అత్యవసర పరిస్థితిలో మహిళకు టార్చిలైట్, సెల్‌ఫోన్ వెలుతురులో వైద్య పరీక్షలు అందించాల్సి వచ్చిందని చెప్పారు.



టార్చిలైట్లు, సెల్‌ఫోన్ వెలుతురులో రోగికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యసిబ్బంది

### వైద్యుల తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు

జహీరాబాద్ ఏరియా దవాఖానలో సెల్‌ఫోన్, టార్చిలైట్ వెలుతురులో రోగులకు వైద్య పరీక్షలు చేయడంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్న కరెంట్ కోతలకు ఈ ఘటనే నిదర్శనమని పేర్కొన్నారు.


Directorate General of Training | Skill India

నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్
నైపుణ్యాభివృద్ధి & వ్యవస్థాపకత రీజినల్ డైరెక్టరేట్, తెలంగాణ

**ఐటిఐ (CTS)-2025-26/27 కొరకు అడ్మిషన్‌లు జరుగుతున్నవి**

రిజిస్ట్రేషన్ కొరకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

మహిళా అభ్యర్థుల కొరకు ట్యూషన్ మరియు పరీక్షా ఫీజు లేదు | జాబ్ ఓరియంటెడ్ కోర్సులు

**జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థ – విద్యానగర్, హైదరాబాద్**
సంప్రదించండి: 9959187314; www.nstihyderabad2.dgt.gov.in

| క్ర.సం. | ట్రేడ్ పేరు | కాల వ్యవధి | సీట్స్ | అర్హత | ఫోన్ నంబర్ | క్యూఆర్ కోడ్ |
|---|---|---|---|---|---|---|
| 1 | అడ్డిటివ్ మాన్యుఫాక్చరింగ్ టెక్(3డి ప్రింటింగ్) | 1 సంవత్సరం | 20 | 10వ తరగతి పాస్ | 9949386114 | |
| 2 | మెషినిస్ట్ | 2 సంవత్సరాలు | 20 | 10వ తరగతి పాస్ | 7780461513 | |
| 3 | టర్నర్ | 2 సంవత్సరాలు | 20 | 10వ తరగతి పాస్ | 7780461513 | |
| 4 | సోలార్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్) | 1 సంవత్సరం | 20 | 10వ తరగతి పాస్ | 9700805765 | |

**జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థ – రామాంతాపూర్, హైదరాబాద్**
సంప్రదించండి: 6305273309; www.nstihyderabad1.dgt.gov.in

| క్ర.సం. | ట్రేడ్ పేరు | కాల వ్యవధి | సీట్స్ | అర్హత | ఫోన్ నంబర్ | క్యూఆర్ కోడ్ |
|---|---|---|---|---|---|---|
| 1 | డ్రోన్ టెక్నీషియన్ | 6 నెలలు | 24 | 10వ తరగతి పాస్ | 9391955105 | |
| 2 | డ్రోన్ పైలట్ (జూనియర్)* | 6 నెలలు | 48 | 10వ తరగతి పాస్ | 9391955105 | |
| 3 | టెక్నీషియన్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ & రిపేర్ | 2 సంవత్సరాలు | 24 | 10వ తరగతి పాస్ | 9945707654 | |
| 4 | ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) | 1 సంవత్సరం | 24 | 10వ తరగతి పాస్ | 7337423615 | |
| 5 | సెమికండక్టర్ టెక్నీషియన్ | 1 సంవత్సరం | 24 | 12వ తరగతి పాస్ | మ్యాథ్స్ & ఫిజిక్స్ | |
| 6 | టెక్నీషియన్ మెడికల్ ఎలక్ట్రానిక్స్ | 2 సంవత్సరాలు | 24 | 10వ తరగతి పాస్ | 6305273309 | |

వయస్సు అకాడమిక్ సెషన్ మొదటి రోజు నాటికి 18 సంవత్సరాలు

**జాతీయ నైపుణ్య శిక్షణా సంస్థ – మహిళలు, విద్యానగర్, హైదరాబాద్**
సంప్రదించండి: 8179379123; www.nstiwhyderabad.dgt.gov.in

| క్ర.సం. | ట్రేడ్ పేరు | కాల వ్యవధి | సీట్స్ | అర్హత | ఫోన్ నంబర్ | క్యూఆర్ కోడ్ |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆర్కిటెక్చరల్ డ్రాఫ్ట్స్‌మ్యాన్ | 2 సంవత్సరాలు | 24 | 10వ తరగతి పాస్ | 8860757432 | |
| 2 | ఐఒటి-టెక్నీషియన్ (స్మార్ట్ అగ్రికల్చర్) | 1 సంవత్సరం | 24 | 10వ తరగతి పాస్ | 8368248090 | |
| 3 | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ | 2 సంవత్సరాలు | 24 | 10వ తరగతి పాస్ | 7604873131 | |
| 4 | ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ప్రోగ్రామింగ్ అసిస్టెంట్) | 1 సంవత్సరం | 24 | 10వ తరగతి పాస్ | 8368248090 | |

మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

| క్ర. సం. | వివిధ రుసుములు | Gen/OBC కొరకు మొత్తం | SC/ST/PH/EWS కొరకు మొత్తం (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | అడ్మిషన్ ఫీ | 100 | 25 |
| 2 | రిజిస్ట్రేషన్ ఫీ | 50 | లేదు |
| 3 | కాషన్ డిపాజిట్ (రిఫండబుల్) | 250 | 250 |
| 4 | జింకానా ఫీ | 100 | లేదు |
| 5 | లైబ్రరీ డిపాజిట్ | 20 | 20 |
| 6 | ట్యూషన్ ఫీ | నెలకు రూ. 150/- | నెలకు రూ. 50/- |
| 7 | ఎగ్జామినేషన్ | 100 | 25 |

బాలురకు మరియు బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు నెలకు రూ. 100/-

దరఖాస్తుకు చివరి తేది: 30-06-2025

ఎంపిక 10వ తరగతి యోగ్యతాప్రాతిపదిక ఉంటుంది
కేంద్ర ప్రభుత్వ నియమాల ప్రకారం రిజర్వేషన్ పాలసీ ఉంటుంది


# బీఆర్ఎస్‌పై కుట్రలు సాగవు

మొదటిపేజీ తరువాయి...



దేశంలో ఎన్నో పార్టీలు వస్తాయి పోతాయిగాని బీఆర్ఎస్ మాత్రం అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో చెక్కు చెదరకుండా ఉంటుందని స్పష్టంచేశారు. సాధ్యం కాని తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సుసాధ్యం చేసి అభివృద్ధి చేశారని, ఈ క్రమంలో బీఆర్ఎస్‌ను బలహీనపరచాలని కుట్రపూరిత ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్, బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడలేవని తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడం వల్ల తెలంగాణ ప్రజలంతా బాధ పడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలన గురించి చర్చకు వస్తే కాంగ్రెస్, బీజేపీ రాజకీయ పునాదులు కదలుతాయని చెప్పారు. కేంద్ర మంత్రుల హోదాలో ఉన్న కొందరు నాయకుల భాష, వారి పాలనను ప్రజలు అసహ్యించుకునేలా ఉన్నదని విమర్శించారు.

### 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ భవన్‌లో జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సిరికొండ తెలిపారు. అందులో భాగంగా జెండాను ఎగురవేసి, పలు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇదే రోజున కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

### పార్టీలో ఏ నిర్ణయమైనా కేసీఆర్‌దే

బీఆర్ఎస్‌కు సంబంధించి ఏ నిర్ణయమైనా తమ అధినేత కేసీఆరే తీసుకుంటారని, ఆయన ఆలోచనలు తనకు తెలుసని, తెలంగాణ ప్రయోజనాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ కేసీఆర్ భంగం కలిగించరని సిరికొండ స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీలో పరిణామాల గురించి తమకు ఎక్కువే తెలుసని, ఏ నిర్ణయమైనా కేసీఆర్ తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.



హనుమకొండలోని ఏకశిల పార్కు వద్ద ధర్నా చేస్తున్న మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుదాం

- కార్మికుల హక్కులను సాధించుకుందాం
- హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం

నయీంనగర్, మే 31 : కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని, వాటి మెడలు వంచి ఉద్యమాలతో హక్కులు సాధించుకుందామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. కార్మిక మాసోత్సవాల్లో భాగంగా శనివారం బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతివనం (ఏకశిల పార్కు) ఎదుట కార్మిక సంఘాలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చిరువ్యాపారుల కుటుంబాలను వేధించడాన్ని ఆపేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో వీధివ్యాపారులకు అనేక రుణాలు అందించి, వెండింగ్ జోన్లు ఏర్పాటుచేశామని గుర్తుచేశారు. 2014లో తీసుకొచ్చిన చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక శాఖకు మంత్రిని నియమించకపోవడం కార్మికులపై వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎద్దేవాచేశారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్సీలైనందుకే టాయిలెట్లు కడగాలా?

- విద్యార్థులే టాయిలెట్లు కడగాలనడం దారుణం
- రేవంత్, మంత్రులు కూడా అలాగే చేస్తున్నారా?
- అలాగే అయితే వెంటనే జీవో జారీచేయండి
- రేవంత్ బానిసల్లా మంత్రులు దామోదర, భట్టి
- గురుకుల సొసైటీ కార్యదర్శిని తొలగించాలి
- రేవంత్ పాలనలో పాతాళానికి గురుకులాలు
- సర్కారుపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిప్పులు



అలుగు వర్షిణి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నినదిస్తున్న ప్రవీణ్‌కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు

హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి పాలనలో గురుకులాలు అధఃపాతాళానికి చేరుకుంటున్నాయని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులు తమ టాయిలెట్లను తామే కడుక్కోవాలన్న ఎస్సీ గురుకులాల సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిణి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ దళిత విద్యార్థులను టాయిలెట్లు కడుక్కోమనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి, మంత్రులు కూడా వారి టాయిలెట్లను వారే కడుక్కుంటున్నారా? అని ప్రశ్నించారు. వారి పిల్లలు చదువుతున్న స్కూళ్లలో ఇలాగే కడిగిస్తున్నారా? అని నిలదీశారు. ఎస్సీ విద్యార్థులపై సొసైటీ అధికారి వివక్ష ప్రదర్శిస్తున్నా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బానిసల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందరికంటే తానే పెద్ద మాదిగ, మాలనని చెప్పుకొని తిరిగే రేవంత్‌రెడ్డి విద్యార్థులే టాయిలెట్లు కడుక్కోవాలని ఒక ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. సీఎంతోపాటు మంత్రులు, అధికారులు, విద్యార్థులు అందరూ ఎవరి టాయిలెట్లు వారే కడుక్కోవాలని ఉత్తర్వులు జారీచేయాలని ఎద్దేవా చేశారు. గురుకుల విద్యార్థిని అగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే రేవంత్‌రెడ్డి నగదు ప్రోత్సాహకం, ఇంటి స్థలం ఎందుకివ్వలేదో చెప్పాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

### కేర్ టేకర్ల తొలగింపు

గురుకులాల్లో కేసీఆర్ ఏర్పాటు చేసిన కేర్ టేకర్లను రేవంత్ ప్రభుత్వం తొలగించిందని ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులను కూడా రద్దు చేశారని, వాటిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

### ఇంటర్ విద్యార్థులను బయటకు పంపుతారా?

గౌలిదొడ్డి గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగించడంతోపాటు ఇంటర్ సెకండియర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలివ్వడం దారుణమని ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. గురుకుల సమస్యల పరిష్కారం కోసం తాము గురుకుల బాట పడితే తమను కనీసం లోపలికి కూడా రానీయలేదని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ చెప్తున్న రాజ్యాంగం ఇదేనా అని ప్రశ్నించారు.

### 30 మహిళా డిగ్రీ కాలేజీల్లో సున్నా అడ్మిషన్లు

దళిత వర్గాల ఉన్నత చదువుల కోసం కేసీఆర్ హయాంలో 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తే, కాంగ్రెస్ హయాంలో వాటిలో ఇప్పటి వరకు ఒక్క అడ్మిషన్ కూడా లేదని ప్రవీణ్‌కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. వాటిని మూసివేసేందుకు గురుకుల సొసైటీ అధికారి అలుగు వర్షిణితో కలిసి సీఎం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటు పేరుతో రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని, ఆ స్కూళ్ల నిర్మాణ పనులు తన అనుచరులకు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గురుకుల విద్యార్థులే టాయిలెట్లు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అధికారి వర్షిణిపై వెంటనే చర్యలు తీసుకుని, ఆ పోస్టు నుంచి ఆమెను తొలగించి సీఎంవోలో పెట్టుకోవాలని ప్రవీణ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

# అవగాహన కోసమే విద్యార్థులతో పనులు

- గురుకుల విద్యాలయాలపై రాజకీయం తగదు
- నాకూ కులాన్ని అంటగట్టడం బాధాకరం: అలుగు వర్షిణి



హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): అవగాహన కల్పించేందుకు, అందరూ సమానమేననే భావనను పెంపొందించాలనే సదాశయంతోనే గురుకుల విద్యార్థులతో పారిశుద్ధ్యం, ఇతర పనులు చేయించాలని భావించామని ఎస్సీ గురుకులాల సొసైటీ కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి వెల్లడించారు. కొందరు దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తన మాటలను ఎడిట్ చేసి రాద్ధాంతం చేస్తున్నారని చెప్పారు. గురుకులాలపై రాజకీయం చేయడం తగదని హితవు పలికారు. హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. పిల్లలు తమ పనులు తాము చేసుకోవాలని చెప్పడాన్ని కొందరు మరో రకంగా అర్థం చేసుకున్నారని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని చెప్పారు. పిల్లలు తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలన్నదే తమ అభిమతమని పేర్కొన్నారు. తాను ఒక బీసీ బిడ్డనని, వ్యవసాయ కుటుంబం నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరుకున్నానని, కానీ తనకూ కులాన్ని అంటగట్టడం బాధాకరమని పేర్కొన్నారు. లైఫ్ స్కిల్స్ కూడా విద్యార్థులకు చాలా అవసరమని తెలిపారు. కొందరు విద్యార్థుల ప్రవర్తనల వల్ల ప్రిన్సిపాళ్లు ఇబ్బంది పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని చెప్పామని, దానిపైనా అసత్య ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. గురుకులాల ప్రిన్సిపాళ్లపై దాడులు, దూషణలు చేస్తే.. షోకాజ్ నోటీసులివ్వడమే కాదు, కేసులూ పెడతామని వర్షిణి హెచ్చరించారు.

### అలుగు వర్షిణికి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీసులు

**15 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశాలు**

హైదరాబాద్ మే 31(నమస్తే తెలంగాణ): ఎస్సీ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి అలుగు వర్షిణికి జాతీయ ఎస్సీ కమిషన్ శనివారం నోటీసులు జారీచేసింది. 'రెసిడెన్షియల్ స్కూల్ పిల్లలది పోష్‌కల్చర్ కాదు. కూర్చున్న వెంటనే టేబుల్‌పైకి ఆహారపదార్థాలు రావు. టాయ్‌లెట్లు కడగితే తప్పేంటి. ఎవరిపని వారు చేయడం నేర్చుకోవటంలో తప్పులేదు' అంటూ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన ఆడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పలువురు విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ఆమె తీరును తప్పుబడుతూ జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. స్పందించిన నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్ ఆర్టికల్ 338 ప్రకారం తెలంగాణ ఎస్సీ గురుకులాల కార్యదర్శికి నోటీసులు జారీ చేశారు. 15 రోజుల్లోగా చర్యలు తీసుకొని వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే తామే నేరుగా రాజ్యాంగబద్ధమైన చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టంచేశారు. అలుగువర్షిణికి నోటీసులు జారీ చేసిన ఎస్సీ కమిషన్‌కు విద్యార్థి సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.

# నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) 2020 లక్ష్యాలను సాధించేలా యూనివర్సిటీలకు చేయూతనిస్తున్న NIAT

ఇండస్ట్రీకి అవసరమైన స్కిల్స్ విద్యార్థులు కాలేజీ రోజుల్లోనే నేర్చుకునేలా UGC, AICTE నిబంధనలకు అనుగుణంగా యూనివర్సిటీలకు కరికులం మొదలుకొని మౌలిక సదుపాయాల వరకు అనేక అంశాలను మెరుగుపరచడానికి NIAT కృషి చేస్తుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) 2020 మార్గదర్శకత్వంలో భారతదేశ విద్యావ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ మార్పులో UGC, AICTE సంస్థలు విద్యను నైపుణ్యానికి పెద్దపీట వేసేలా మార్చేందుకు ఎంతగానో కృషి చేస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ ఆశయాన్ని వేగంగా ముందుకు తీసుకు వెళ్లడానికి నెక్ట్ వేవ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్ (NIAT)ప్రారంభించిన యూనివర్సిటీ భాగస్వామ్య మోడల్‌ని భారతదేశంలోని పలు యూజీసీ అప్రూవ్డ్ యూనివర్సిటీలు అమలు పరుస్తున్నాయి. నైపుణ్య ఆధారిత విద్యకు దేశవ్యాప్తంగా అనుకరించదగినదిగా ఈ మోడల్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

NxtWave Institute of Advanced Technologies



రాహుల్ అత్తులూరి
కోఫౌండర్ & సీఈవో
నెక్ట్ వేవ్ & NIAT

''విద్యార్థులకు చక్కటి కెరియర్ ఫలితాలు తీసుకువచ్చేలా యూనివర్సిటీలను బలపరచడమే ఈ భాగస్వామ్యం యొక్క లక్ష్యం'' అని నెక్ట్ వేవ్ & NIAT కో ఫౌండర్ మరియు సీఈవో రాహుల్ అత్తులూరి అన్నారు. ''ఒకవైపు యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌ను తమదైన విధంగా కొనసాగిస్తుంది. మరోవైపువిద్యార్థులు ఇండస్ట్రీకి సిద్ధమవ్వడానికి అవసరమైన ప్రతిదీ హ్యాండ్స్-ఆన్ స్కిల్ ట్రైనింగ్, ఇండస్ట్రీ ప్రాక్టీషనర్ల నుంచి సెషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్మెంట్స్ ఇలా కావల సిన అన్నింటిలో NIAT తోడ్పాటు నందిస్తుంది''. అని తెలిపారు. ఈ భాగస్వామ్యంలో యూనివర్సిటీల కరికులంని మెరుగుపరచడానికి NIAT ఇన్‌సైట్స్ ఇవ్వడం ఒక కీలకమైన అంశం. ఈ ఇన్‌సైట్స్‌ని 3,000కి పైగా కార్పొరేట్ కంపెనీలు, 10,000కి పైగా టెక్ ప్రొఫెషనల్స్ కమ్యూనిటీ, తమ అంతర్గత R&D ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ ఇలా అనేక మూలాల నుంచి NIAT సేకరిస్తుంది.

ఈ ఇన్‌సైట్స్‌ని NIAT యూనివర్సిటీలకు స్ట్రక్చర్డ్ రిపోర్ట్స్, వైట్ పేపర్స్ రూపంలో సమర్పిస్తుంది. వీటిలో లేటెస్ట్ ఇండస్ట్రీ ట్రెండ్స్, జాబ్ రోల్స్, స్కిల్ గ్యాప్స్ వంటి అంశాలు స్పష్టంగా ఉంటాయి. ముఖ్యంగా AI/ML, సైబర్ సెక్యూరిటీ వంటి 4.0 టెక్నాలజీలకు సంబంధించినవి. ఈ రిపోర్ట్స్ ఆధారంగా యూనివర్సిటీలు UGC, AICTE నిబంధనలకు అనుగుణంగా తమ అకడమిక్ కౌన్సిల్స్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆమోదంతో వారి కరికులంని ఆధునికీకరిస్తాయి. అధునాతన టెక్నాలజీలలో ప్రాక్టికల్ స్కిల్స్ పెంపొందేలా ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వడం కూడా NIAT మోడల్‌లో మరో ముఖ్యమైన అంశం. వారికి కూడా ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీలపై పట్టుసాధించే విధంగా ప్రాక్టికల్ ట్రైనింగ్, ల్యాబ్స్, హ్యాండ్స్-ఆన్ కోడింగ్ సెషన్స్‌తో ఈ శిక్షణ ఉంటుంది. అలానే NIAT యొక్క 10,000 + టెక్ ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్‌ని ఉపయోగించుకుంటూ అందులోని ఎక్స్‌పర్ట్స్ ప్రొఫెసర్స్ ఆఫ్ ప్రాక్టీస్ లాగా నియమించుకోవచ్చు. ఇలాంటి వారు మెంటర్ చేయడం వలన విద్యార్థులు ఇండస్ట్రీలో వాడే లేటెస్ట్ టూల్స్ అండ్ టెక్నాలజీస్ పై పట్టు సాధిస్తారు.

ప్రపంచస్థాయి నిపుణుల్లా తయారవ్వాలంటే డిగ్రీతో పాటు స్కిల్స్, యాప్టిట్యూడ్ అవసరం. NIAT సహకారంతో మా విద్యార్థులు గ్లోబల్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా శిక్షణ పొందుతున్నారు అని డాక్టర్ రాకేష్ కుమార్ జైన్, వైస్ ఛాన్సలర్, అజింక్య డి.వై. పాటిల్ యూనివర్సిటీ అన్నారు. అనుభవ పూరితంగా నేర్చుకోవాలంటే ఒక అధునా తన టెక్ వ్యవస్థ అవసరం అవుతుంది. అందుకే NIAT రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫాంను యూనివర్సిటీలు అమలు చేస్తున్నాయి. ఈ వ్యవస్థ విద్యార్థులు రియల్ వరల్డ్ ప్రాజెక్ట్స్ చేసేలా, చేసిన టాస్క్‌పై వెంటనే లైవ్ ఫీడ్‌బ్యాక్ వచ్చేలా, విద్యార్థులు ఏ అంశంలో బలహీనంగా ఉన్నారో చూపిస్తూ ఎలా ఇంప్రూవ్ అవ్వాలో కూడా చెబుతోంది. ఇవన్నీ ఇప్పటి వరకూ టాప్ కంపెనీల బూట్ క్యాంప్‌లలో మాత్రమే ఉండేవి. కానీ, ఇప్పుడు విద్యార్థులకు యూనివర్సిటీలోనే ఈ తరహా సదుపాయాలను NIAT అందుబాటులోకి తీసుకు వస్తుంది.

శ్రీ ఫర్హాద్ యనపోయా, ప్రో-ఛాన్సలర్, యనపోయా డీమ్డ్ యూనివర్సిటీ మాట్లాడుతూ ''ఇండస్ట్రీకి సంబంధించిన టెక్నికల్ స్కిల్స్ నేర్చుకోవడం ప్రతి విద్యార్థికి అవసరం. NIAT సపోర్టుతో మా డిగ్రీ ప్రోగ్రాం మరింత శక్తివంతంగా మారింది. విద్యార్థులను టెక్నాలజీ రంగంలో చక్కటి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది''. అని అన్నారు. ఇప్పటి తరానికి కావాల్సింది కేవలం తరగతి గదులు కాదు. టెక్‌తో కూడిన అధునాతన క్లాస్ రూమ్‌లు. దాన్ని దృష్టిలో పెట్టుకుని NIAT, యూనివర్సిటీలకు ఒక ప్రత్యేకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డిజైన్ ప్లేబుక్ అందిస్తుంది. ఇది స్టాన్‌ఫర్డ్ ఎమ్ ఐటీ, హార్వర్డ్ లాంటి టాప్ యూనివర్సిటీలను బెన్చ్ మార్క్ చేసి, భారతీయ విద్యా పరిస్థితులకు తగ్గట్టు రూపొందించబడింది. హై-స్పీడ్ Wi-Fi, టెక్ టూల్స్‌ను సపోర్ట్ చేసే స్మార్ట్ AV సిస్టమ్స్, సౌండ్‌ప్రూఫ్ గదులు, కంఫర్టబుల్ అండ్ ఎర్గోనామిక్ సీటింగ్, టీమ్ వర్క్‌కి తగిన కోలాబొరేటివ్ లేఅవుట్స్ ఇలా ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్‌కి అవసరమైన అన్ని సదుపాయాలు ఉంటాయి. అవే కాకుండా, ప్లేబుక్‌లో క్లియర్‌గా బిల్ ఆఫ్ క్వాంటిటీస్, వెండర్ టెంప్లేట్స్, రోల్ అవుట్ మైల్‌స్టోన్స్ కూడా ఉంటాయి. దీంతో యూనివర్సిటీలు AICTE నిబంధనలతో పాటు ప్రపంచ స్థాయికి తగ్గట్టుగా కూడా మెయింటెయిన్ చేయగలుగుతున్నాయి. NIATతో భాగస్వామ్యంలో యూనివర్సిటీలకు లభించే మరో గొప్ప విషయం ఇండస్ట్రీతో ఉండే డైరెక్ట్ కనెక్షన్. 3000కి పైగా టెక్ కంపెనీలలోని అవకాశాలకు విద్యార్థులను కనెక్ట్ చేస్తుంది. యూనివర్సిటీ స్టూడెంట్స్ చక్కటి కెరీర్లకు సిద్ధమయ్యే విధంగా స్ట్రక్చర్డ్ ఇంటర్న్‌షిప్స్, మాక్ అసెస్మెంట్స్, ఇండస్ట్రీ ప్లేస్మెంట్ సెషన్స్ ఉంటాయి. అలానే, ప్రతి ఒక్క స్టూడెంట్ ప్రోగ్రెస్‌ని ట్రాక్ చేసేందుకు డేటా డాష్‌బోర్డులు కూడా అందుబాటులో ఉంటాయి. దీంతో యూనివర్సి టీలు ఒక్కో విద్యార్థి ఎంత ప్రిపేర్ అయ్యాడు, ఏది అవసరం అనే విషయాలపై క్లారిటీతో ఉండగలుగుతున్నాయి.

డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఫౌండర్ & ఛాన్సలర్ మాట్లాడుతూ ''ప్రస్తుత ప్రపంచంలో చక్కటి కెరియర్ కోసం డిగ్రీతోపాటు స్కిల్స్ కూడా అవసరం. మా యూనివర్సిటీ నుంచి డిగ్రీ, NIAT నుంచి ఇండస్ట్రీ-రెడీ సర్టిఫికేట్ పొందుతారు. ఈ విధంగా విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఎంతో కీలకం'' అని అన్నారు.

విద్యార్థులకు ఒకవైపు యూనివర్సిటీ నుంచి UGC అప్రూవ్డ్ బీటెక్ డిగ్రీ మరొకవైపు NIAT నుంచి ఇండస్ట్రీ-రెడీ సర్టిఫికేట్ అప్రూవ్డ్ (IRC) కూడా వస్తుంది. ఈ IRC అన్నది విద్యార్థులు చేసిన స్కిల్ ట్రైనింగ్, ప్రాజెక్టు, అసెస్మెంట్లు బట్టే ఇవ్వబడుతుంది. ఇలా డిగ్రీతో పాటు స్కిల్ సర్టిఫికేట్ కూడా రావడం వల్ల, విద్యార్థులకు జాబ్ ఛాన్సెస్ బాగా పెరుగుతాయి. దీంతో పాటు, మల్టీ డిసిప్లినరీ, స్కిల్ బేస్డ్ ఎడ్యుకేషన్ అనే UGC/AICTE లక్ష్యాలకి కూడా చక్కగా సరిపోతుంది. డాక్టర్ శ్రీలత చేపూరి, వైస్ ఛాన్సలర్, ఆరోరా డీమ్డ్ యూనివర్సిటీ మాట్లాడుతూ ''2025-26 నుంచి NIATతో కలిసి, మా క్యాంపస్‌లో డిగ్రీకి తోడుగా అప్ స్కిలింగ్ ట్రైనింగ్‌తో విద్యార్థులకు పూర్తి స్కిల్ సెట్ అందేలా చేస్తున్నాం. వారి కెరీర్ బలంగా ప్రారంభం అవుతుందని మా నమ్మకం'' అని అన్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఫీజు స్ట్రక్చర్ పూర్తిగా క్లియర్‌గా ఉంటుంది. విద్యార్థులు అకాడమిక్ ఫీజు నేరుగా యూనివర్సిటీకే. ఇంకా, NIAT అందించే ఇండస్ట్రీ రెడినెస్ ప్రోగ్రామ్ కోసం వేరుగా (ఐచ్ఛికంగా) ఫీజు ఉంటుంది. ఇలా ఫీజులు వేరుగా ఉండడం వల్ల UGC, AICTE నిబంధనలకి పూర్తిగా అనుగుణంగా ఉంది.''ఇదే ప్రభుత్వం కోరుకున్న నైపుణ్య ఆధారిత విద్యా'', అని అన్నారు రాహుల్ అత్తులూరి, కో-ఫౌండర్ & సీఈవో, నెక్ట్స్ వేవ్ & NIAT. 'UGC, AICTE ఈ మార్పు కోసం కీలకమైన సంస్కరణలు తీసుకొస్తున్నాయి. వాటికి అనుగుణంగా, మేము ఒక పక్కాగా పనిచేసే మోడల్‌ను నిర్మించాం. ఇది ఇప్పుడు యూనివర్సిటీలలో, విద్యార్థుల భవిష్యత్తులో నిజంగా మార్పు తీసుకొస్తోంది. డిగ్రీతోపాటు, ఒక భరోసా కలిగిన భవిష్యత్తు కూడా ఇవ్వగలగటం ఈ భాగస్వామ్యం ప్రత్యేకత'' అని అన్నారు.